
VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ గురువారం 02 జూన్ 2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 330
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






2లో

# దశదిశలా దశాబ్ది సంబురం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. జూన్ 2న (ఆదివారం) ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న అవతరణ ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమయింది. ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు.

అమరులకు నివాళులతో ప్రారంభం
విద్యుత్ వెలుగుల్లో సచివాలయం, హుస్సేన్ సాగర్, అమరుల స్మృతిచిహ్నం



## తెలంగాణలో నువ్వా.. నేనా

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, భాజపాల మధ్యే తీవ్ర పోటీ జరిగిందని ఎగ్జిట్ పోల్స్ అంచనాల్లో వెల్లడైంది. రెండు పార్టీలూ నువ్వా, నేనా అన్నట్లుగా తలపడ్డాయని, మొత్తం 17 స్థానాల్లో ఇరు పార్టీలకు దాదాపు సమానంగా సీట్లు వచ్చే అవకాశాలున్నాయని కొన్ని సంస్థలు పేర్కొనగా.. భాజపా పైచేయి సాధిస్తుందని మరికొన్ని సంస్థలు తెలిపాయి. భారాసకు ఒకటి లేదా రెండు సీట్లు వచ్చే అవకాశాలున్నట్లు కొన్ని సంస్థలు చెప్పాయి. ఫలితాల అంచనా సర్వేలను వివిధ సంస్థలు శనివారం వెల్లడించాయి. రాష్ట్రంలో మే 13న జరిగిన ఎన్నికల్లో 17 స్థానాలకు 525 మంది అభ్యర్థులు పోటీపడ్డారు.

## ఉద్యమాన్ని అవమానిస్తూ.. ఉత్సవాలా?..



హైదరాబాద్: "తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవం ఒక ఉద్విగ్న, ఉత్తేజకరమైన సందర్భమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకువెళ్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని బీఆర్ఎస్ సహా ఉద్యమకారులు, తెలంగాణవాదులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అస్తిత్వా న్ని అవమానిస్తున్న మీ వికృత పోకడలను నిర సిస్తూ ప్రభుత్వం నిర్వహించే దశాబ్ది ఉత్సవా ల్లో బీఆర్ఎస్ పార్టీ పాల్గొనడం లేదు.." అని భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కె. చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ దశా బ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ రేవంత్‌రెడ్డి రాసిన లేఖకు ప్రతిగా కేసీఆర్ శని వారం సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు. అందులో కేసీఆర్ పేర్కొన్న అంశాలివే.."రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై మీ (కాంగ్రెస్) ప్రభుత్వం ఇటీవల నిర్వహించి న అఖిలపక్ష సమావేశానికి ప్రధాన ప్రతిపక్షమై న బీఆర్ఎస్‌ను ఆహ్వానించక పోవడం అప్రజా స్వామిక వైఖరికి నిదర్శనం. బీఆర్ఎస్‌ను కావాలని విస్మరించి మీ సంకుచితత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. నన్ను దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించిన తీరు.. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించినట్లుగా ఉంది. ప్రాణాన్ని పణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్షతో ఉద్యమాన్ని విజయతీరానికి చేర్చిన న న్ను ఆహ్వానించిన తీరు ఎంతో అవమానకరంగా ఉంది. తెలంగాణ ప్రజాపోరాటానికి నాయ కత్వ స్థానంలో నిలిచిన నాకు వేదికపై స్థానం కల్పించలేదు.రాష్ట్ర సాధనలో నాకున్న అనుభ వాలు పంచుకునేలా ప్రసంగించే అవకాశం క ల్పించక పోవడం మీ అహంకార ఆధిపత్య ధో రణికి పరాకాష్ట. నన్ను ఆహ్వానించి అవమానించాలనే మీ దురుద్దేశాన్ని ప్రజలు గ్రహిస్తున్నా రు. పోరాట వారసత్వాన్ని దెబ్బతీయడానికి మీరు చేస్తున్న కుట్రలను తెలంగాణ సమాజం గమనిస్తున్నది. తెలంగాణ స్ఫూర్తిని దెబ్బతీసే లా ఉత్సవాలు జరుగుతున్న తీరును ఉద్యమ కారులు ఇప్పటికే నిరసిస్తున్నారు.జై తెలంగాణ అని నినదించరెందుకు?

తెలంగాణ ముఖ్యమంత్రి అయినా ప్రజలకు ప్రాణప్రదమైన 'జై తెలంగాణ' నినాదాన్ని ఇప్పటివరకు నోటినిండా పలకలేని మీ మానసిక వైకల్యాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఇక ముందైనా తెలంగాణ వ్యతిరేక మానసికత నుంచి బయటపడి జై తెలంగాణ అని నినదించే వివేకాన్ని తెలంగాణ సమాజం మీ నుంచి కోరుకుంటున్నది.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అటకెక్కించే కుట్రలు

- సమగ్ర విచారణ జరగకుండా చేస్తున్నారు
- సరిగ్గా విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకే
- విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు
- బండి సంజయ్ లేఖ తీవ్ర ఆరోపణలు



2లో

## అన్నివర్గాల పోరాటంతోనే తెలంగాణ సాకారం

- గత పదేళ్లుగా నియంతృత్వ పాలన సాగింది
- ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో స్వేచ్ఛ లభించింది
- ఆవిర్భావ వేడుకలకు అందరికీ ఆహ్వానం



2లో

# దశదిశలా దశాబ్ది సంబురం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. జూన్ 2న (ఆదివారం) ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న అవతరణ ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమయింది. ఉత్సవాలకు హాజరు కావాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. అయితే ఆరోగ్య కారణాలతో ఆమె హాజరు కావడం లేదని తెలిసింది.

ఉదయం గన్‌పార్క్‌లో..

ఉదయం 9.30 గంటలకు గన్‌పార్క్‌లో అమరవీరుల స్తూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పిస్తారు. 9.55 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానానికి చేరుకుని.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీసు బలగాల పరేడ్, మార్చ్‌పాస్ట్, వందన స్వీకార కార్యక్రమాలు ఉంటాయి. అదే వేదికపై 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర అధికార గీతంగా జాతికి అంకితం చేస్తారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. తర్వాత పోలీసు సిబ్బందికి, ఉత్తమ శకటాలకు అవార్డులను ప్రదానం చేస్తారు. పరేడ్ గ్రౌండ్ వద్ద ప్రధాన వేదికతో పాటు అతిథులు, ఆహ్వానితులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు వేర్వేరుగా ప్రత్యేక లాంజ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

# మళ్లీ మోడీకే ప్రజల పట్టం



కూటమి గరిష్టంగా 390 స్థానాల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయి. రిపబ్లిక్ - పీమార్క్, ఇండియా న్యూస్ డీ వెల్లడించింది. డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మ్యాట్రిజ్ చేసిన సర్వేలు 300 పైగా స్థానాలు కమలం పార్టీ గెలుస్తుందని చెబుతున్నాయి. సుదీర్ఘంగా ఏడు దశల్లో సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం తుది పోలింగ్ శనివారం ముగిసింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మళ్లీ ఎన్డీయేనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఊహిస్తున్నాయి. వరుసగా మూడోసారి మోదీ ప్రధాని పదవిని అధిరోహిస్తారని చెబుతున్నాయి. రిపబ్లిక్-పీ మార్క్, ఇండియా న్యూస్- డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మొదలైన సర్వే సంస్థలు ఎన్డీయే కూటమి 350కి పైగా స్థానాలు సంపాదిస్తుందని ప్రకటించాయి. రిపబ్లిక్ భారత్-పి మార్క్ అంచనా ప్రకారం ఎన్డీయే 359 సీట్లు, ఇండియా కూటమి 154, ఇతరులు 30 సీట్లు గెలుచుకుంటారు. రిపబ్లిక్-మ్యాట్రైజ్ ప్రకారం.. ఎన్డీయే 353-368 సీట్లు, ఇండియా కూటమి 118, ఇతరులు 43-48 సీట్లు గెలుచు కుంటారు. ఇండియా న్యూస్-డి-డైనమిక్స్ అంచనా ప్రకారం.. ఎన్డీయే 371 సీట్లు, ఇండియా కూటమి 125 సీట్లు, ఇతరులు 47 సీట్లు గెలుచుకుంటారు. అలాగే జన్‌కీ బాత్ సర్వే కూడా ఎన్డీయేకే ఓటు వేసింది. ఆ సర్వే ప్రకారం.. ఎన్డీయే 362-392 సీట్లు, ఇండియా కూటమి 141-161 సీట్లు, ఇతరులు 10-20 సీట్లు గెలుచుకుంటారు. ఎన్డీటీవీ పోల్స్ ఆఫ్ పోల్స్ ప్రకారం ఎన్డీయే 365 సీట్లు, ఇండియా కూటమి 142 సీట్లు, ఇతరులు 36 సీట్లు గెలుచుకుంటారు. టీవీ9 పోల్ స్ట్రాట్, పీపుల్స్ ఇన్‌సైట్ ఎగ్జిట్ పోల్స్ 2024 ఫలితాలను విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ స్థానాలకు సంబంధించి సంచలన సర్వే విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించిన అంచనాలను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ లోని 25 లోక్ సభ స్థానాలకు ఎన్డీయే కూటమికి 12 స్థానాలు స్తాయని

అంచానా వేసింది. అందులో తెలుగుదేశం పార్టీకి 9 స్థానాలు కైవసం చేసుకోగా.. జనసేనకు 1, బీజేపీకు 2 స్థానాలు వస్తాయని పేర్కొంది. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీకి 13 స్థానాలు వస్తాయని

తెలిపింది. తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు 8 సీట్లు సాధిస్తుందని తెలిపింది. అలాగే బిజెపికి 7, బీఆర్ఎస్ 1, ఎంఐఎం 1 స్థానంలో విజయం సాధించనున్నట్లు తెలిపింది.

ఆరా మస్తాన్ సర్వే ప్రకారం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి 6 నుంచి 8 పార్లమెంట్ స్థానాలు వస్తాయన్నారు. ఇక బీజేపీకు 8 నుంచి 9 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటుదని తెలిపింది. ఇతరులకు 1 స్థానం అని ప్రకటించింది. అందులో బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఎవరికైనా రావొచ్చు అని

÷బుతున్నారు. ఇదే ఆరా మస్తాన్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఖచ్చితమైన అంచనాలను వెలువరించారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అటకెక్కించే కుట్రలు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాశారు. కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగకుండా అటకెక్కించే కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లక తప్పదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయని తెలిపారు. భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కారకులు కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులిచ్చి విచారిస్తే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విశ్వసనీయత పెరిగేదన్నారు. ఆ పని చేయకపోవడంవల్లే సీబీఐ విచారణ కోరుతున్నామన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత తీవ్రమైన నేరమన్నారు. ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రసాదించిన హక్కులను కూడా ఫోన్ ట్యాపింగ్ తో కాలరాశారన్నారు. భార్యాభర్తలు మాట్లాడుకునే అంశాలను కూడా ట్యాపింగ్ చేసి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వ్యాపారులు, బిల్డర్లు, పారిశ్రామికవేత్తలుసహా పలువురు సెలబ్రిటీలను బెదిరించి డబ్బులు వసూలు చేయడంతోపాటు తమ అవసరాలను తీర్చుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుండి ప్రత్యేకంగా పరికరాలు తెప్పించారన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయాక ఫోన్ ట్యాపింగ్ పరికరాల ధ్వంసం పేరుతో దేశ భద్రతకు, ఉగ్రవాదులకు సంబంధించిన కీలకమైన సమాచార డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. వ్యాపార సంస్థలు ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వకుండా ఫోన్ ట్యాపింగ్ ను వాడుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నా ఎందుకు స్వదేశానికి రప్పించలేకపోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలు నిగ్గు తేలాలంటే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు జోక్యం అనివార్యం అన్నారు. మీరే సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాయండన్నారు.

# ఆహ్వానిస్తూనే.. అవమానిస్తారా?

హైదరాబాద్: 'ప్రజాజీవితాన్ని క్రమంగా కల్లోలంలోకి నెడుతున్నారు. ప్రశ్నించే వారిని, తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్నారు. మీ వికృత పోకడలను నిరసిస్తూ ప్రభుత్వం నిర్వహించే దశాబ్ది ఉత్సవాలకు హాజరు కారాదని నిర్ణయించాం' అని భారాస అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పక్షాన నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం పంపిన నేపథ్యంలో కేసీఆర్ శనివారం సీఎంను ఉద్దేశించి 22 పేజీల బహిరంగ లేఖ రాశారు. దశాబ్ది ఉత్సవాలకు తనను ఆహ్వానించిన తీరు నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించినట్లుగా ఉందని కేసీఆర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రజా పోరాటాన్ని నడిపించి, దేశంలోని పార్టీల మద్దతు కూడగట్టి, కేంద్ర మంత్రి, ఎంపీ పదవులను తృణప్రాయంగా వదిలేసి చివరికి ప్రాణాన్ని పణంగా పెట్టి ఉద్యమాన్ని విజయతీరానికి చేర్చిన తన వంటి వ్యక్తిని ఆహ్వానించిన తీరు ఎంతో అవమానకరంగా ఉందని ఆయన ఆక్షేపించారు. 'తెలంగాణ ప్రజా పోరాటానికి నాయకత్వ స్థానంలో నిలిచిన నాకు.. వేదికపై స్థానం, అనుభవాలు పంచుకోవడానికి ప్రసంగించే అవకాశం కల్పించకపోవడం మీ అహంకార, ఆధిపత్య ధోరణికి పరాకాష్ఠ. ఆహ్వానిస్తూనే.. అవమానపరచదలుచుకున్న మీ దురుద్దేశాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు' అని కేసీఆర్ తన లేఖలో దుయ్యబట్టారు. ఆయన లేఖలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

కాంగ్రెస్ పాపాలకు పశ్చాత్తాపమేదీ?

'తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాటం, అమరుల త్యాగాల పర్యవసానంగా కాకుండా.. కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేయడాన్ని నిరసిస్తున్నాను. 1969 నుంచీ భిన్నదశల్లో, విభిన్నమార్గాల్లో ఉద్యమ ప్రస్థానం సాగింది. చరిత్ర పొడవునా తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేసినా దాగని సత్యం. ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులను కాలరాసి.. తెలంగాణ ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసి, తెలంగాణలో ఐదారు తరాల ప్రజల జీవితాలను ఛిన్నాభిన్నం చేసిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో 369 మంది యువకులను కాల్చి చంపిన కాంగ్రెస్ దమననీతికి సాక్ష్యమే గన్‌పార్క్ అమరవీరుల స్తూపం. ఆ స్తూపాన్ని కూడా ఆవిష్కరించుకోనివ్వకుండా అడ్డుపడిన కాంగ్రెస్ కర్కశత్వం తెలంగాణ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది యువకుల ప్రాణాలను బలిగొన్న పాపం నిశ్చయంగా కాంగ్రెస్ పార్టీదే. దీనికి మీరు గానీ, మీ పార్టీ గానీ ఏనాడూ పశ్చాత్తాపాన్ని ప్రకటించలేదు. తెలంగాణ ప్రజలను క్షమాపణలు కోరలేదు. పైగా దయతో మేమే తెలంగాణ ఇచ్చామంటూ ఉద్యమాన్ని, అమరుల త్యాగాన్ని అవమానిస్తున్నారు. ఈ వైఖరి మార్చుకోకుండా మీరు చేసే ఉత్సవాలకు సార్థకత ఏముంటుంది? మనస్ఫూర్తిగా తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ క్షమాపణలు చెప్పినప్పుడే, కొంతలో కొంతయినా పాప పరిహారం చేసుకున్నట్టు అవుతుంది.

ప్రజాజీవితం అస్తవ్యస్తం

గత ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజా జీవితం అస్తవ్యస్తమై పోయింది... భారాస ప్రభుత్వ దార్శనికతతో శాశ్వతంగా దూరమైన కష్టాలు.. ఆర్నెల్లలోనే తిరిగి ప్రత్యక్షమవుతున్నాయి. వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకూ 24 గంటలూ నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరాతో దేశం దృష్టిని ఆకర్షించిన రాష్ట్రంలో.. కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలు విధిస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు.. కరెంటు కోతలకు అకాల వర్షాలు తోడై పంటలు దెబ్బతిన్నాయి. ఇందిరమ్మ రాజ్యమని గొప్పలు చెప్పిన మీరు ఒక్క రైతును కూడా పరామర్శించలేదు. రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోంది. డిసెంబరులోపు చేస్తామని మీరు హామీ ఇచ్చిన రుణమాఫీ చెయ్యకపోవడంతో రైతులకు అన్ని మార్గాలు మూసుకుపోయాయి. మరోవైపు.. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని మీ మంత్రివర్గ సహచరుడు వ్యాఖ్యానిస్తే సదరు మంత్రిని మందలించిన పాపాన కూడా పోలేదు. రైతు భరోసా పథకం ద్వారా ఏటా రూ. 15 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని, వంద రోజుల్లోనే అమలు చేస్తామని మీరు ఇచ్చిన హామీల అమలుకు అతీగతీ లేదు. ఎన్ని ఒత్తిడులు వచ్చినా.. ప్రాజెక్టుల మీద అధికారాన్ని బోర్డులకు అప్పగించడానికి మేం అంగీకరించలేదు. మీరు మాత్రం కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులను అప్పజెప్పి రాష్ట్ర ప్రయోజనాలను భంగపరిచారు. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను సైతం తరలించుకుపోయే ప్రణాళికలు తయారు చేస్తుంటే మీరు గుడ్లప్పగించి చూస్తున్నారు. అన్ని పంటలకూ మద్దతు ధర మీద రూ. 500 బోనస్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోలేకపోయారు. గత పదేళ్లలో మేం చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికల సమయంలో మీరు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు ఏమయ్యాయి? ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ నిలిచిపోయింది. రాష్ట్రంలో పారిశ్రామికరంగం కుదేలవుతోంది.

కరెంటు కోతలు రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయి. కొత్త పెట్టుబడులు రాకపోగా.. వచ్చినవి సైతం ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న ఉదంతాలు చోటుచేసుకుంటున్నాయి. ఐటీ రంగంలోనూ అదే పరిస్థితి.

ప్రశ్నించే వారిపై భౌతికదాడులు

ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చి.. ప్రశ్నించే వారిపై భౌతికదాడులకు దిగుతున్నారు.

# అన్నివర్గాల పోరాటంతోనే తెలంగాణ సాకారం

**హైదరాబాద్:** తెలంగాణ కోసం ఎన్నో వర్గాల ప్రజలు పోరాటం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ వచ్చాక పదేళ్లు నియంతృత్వం కొనసాగిందని విమర్శించారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అమర వీరులను స్మరించుకుంటూ ఆవిర్భావ వేడుకలు జరుగుతాయని వివరించారు. రాజకీయాలకు అతీతంగా వేడుకలకు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ ఎన్నోసార్లు తెలంగాణ ఏర్పాటును అవమానించారు. వేడుకలకు సోనియా గాంధీ వస్తారని ఆశిస్తున్నాం. గత ప్రభుత్వం తెలంగాణ వేడుకలకు కాంగ్రెస్ నేతలను ఆహ్వానించలేదు. రాష్ట్ర చిహ్నం రూపకల్పనలో భారాస ప్రభుత్వం ఎవరి అభిప్రాయాలు తీసుకోలేదని పొన్నం ప్రభాకర్ అన్నారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు తమకు గత పదేళ్లలో ఒక్క ఆహ్వాన పత్రిక రాలేదన్నారు. తాము మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపామన్నారు. తెలంగాణకు ఒక గీతం ఉండాలని ప్రజలు మార్పుకోరుకున్నారని చెప్పారు. తెలంగాణ చిహ్నంపై గతంలో ఎవరి అభిప్రాయాలను తీసుకోలేదని.. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాజకీయంగా విమర్శలకు వేదిక కాదని చెప్పారు. ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర గీతం ఆవిష్కరిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వేడుకలు

జరుపుకోవాలన్నారు. తెలంగాణ అమరులను ప్రధాని నరేంద్ర మోడీ అవమానించారని విమర్శించారు. తల్లిని చంపి బిడ్డను తెచ్చుకున్నారని హేళన చేశారన్నారు. సోనియా తెలంగాణ ఇచ్చిన ప్రదాత.. సోనియా వస్తారనే నమ్మకం ఉందన్నారు. జయ జయహే తెలంగాణ పాట తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసే శక్తిగా అభివర్ణిం చారు మంత్రి జూపల్లి కృష్ణారావు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది బిడ్డలు ప్రాణాలు అర్పించారని చెప్పారు. గొప్ప తెలంగాణ ఏర్పడాలని అమరవీరులు కోరుకున్నారు. అమరవీరుల ఆకాంక్షలకు



భిన్నంగా పాలన కొనసాగుతోందన్నారు.. బీజేపీ, బీఆర్ఎస్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని

మంత్రులు పొన్నం, జూపల్లి కృష్ణారావు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరుగని పోరాటాలు, బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను వారు గుర్తు చేశారు.

# మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లితో ప్రాణభయం

అమరావతి,: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాధితుడు, పాల్వాయి గేటు తెదేపా పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తనకు ప్రాణహాని ఉందని కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పిన్నెల్లికి హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపు ఆదేశాలు రద్దు చేయాలని అందులో కోరాడు. శేషగిరి రావు దాఖలు చేసిన రెండు పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనుంది. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో తనపై దాడి చేశారని వివరించాడు. కౌంటింగ్ రోజు కూడా హింసకు పాల్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నాడు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై శేషగిరిరావు మరో పిటిషన్ దాఖలు చేశాడు. ఆధారాలున్నా ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టారని.. గుర్తు తెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు. ఈ అంశాలన్నీ హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముందస్తు బెయిల్ ఇచ్చిందని వివరించాడు. తీవ్ర ఘటనలైనా బెయిల్ మంజూరు ఆందోళన కలిగిస్తోందని.. మాచర్ల నియోజకవర్గంలో ప్రతిపక్షాలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదన్నాడు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాల్సిందేనని.. పోలీసులకు ఆదేశించాలంటూ బాధితుడు నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును కోరారు. పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉందని, హైకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపు ఆదేశాలను రద్దు చేయాలని కోరారు. మే 13వ తేదీన జరిగిన పోలింగ్ రోజు ఈవీఎం ధ్వంసం చేశారని, తనపై దాడి చేశారని బాధితుడు శేషగిరిరావు పేర్కొన్నారు. ఈవీఎం పగలకొట్టిన ఘటనలో ఈనెల 6వ తేదీ వరకు పిన్నెల్లిని అరెస్టు చేయవద్దని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొట్టివేయాలని శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు. పోలింగ్ రోజు హింసకు పాల్పడిన ఎమ్మెల్యే.. కౌంటింగ్ రోజు కూడా పాల్పడే ప్రమాదం ఉందని బాధితుడు శేషగిరిరావు ఆందోళన వ్యక్తం చేసారు. ఈవీఎంను పగలకొట్టిన ఘటనలో పక్కా సాక్ష్యాలు ఉన్నా, సీసీటీవీ రికార్డు ఉన్నా... స్థానిక వీఆర్వో, ఎమ్మెల్యే పేరు, ఆయన అనుచరుల పేర్లు కూడా లేకుండా కేసు పెట్టారని సుప్రీంకోర్టుకు తెలిపారు.






## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన కామారెడ్డి కలెక్టరేట్, అమరవీరుల స్థూపం.





# నేడు లంగర్ బీడీ కంపెనీ యాజమాన్యంతో చర్చలు.

### పెట్టె కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలి.

### తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 1**

లంగర్ బీడీ కంపెనీ యాజమాన్యంతో పెట్టె కార్మికుల వేతనం, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఆదివారం చర్చలు జరుగనున్నట్టు తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు తెలిపారు. శనివారం నగరంలోని తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం (బిఎల్ టీయూ) రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిద్దిరాములు మాట్లాడారు.
ఎంఎస్ లంగర్ బీడీ కంపెనీ పరిధిలో నిర్మల్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని దేగాం, బస్వాపూర్, పాల్వంచ, తంగళపల్లి, ముస్తాబాద్, సిద్దిపేట, లచ్చపేట్, నిజాంపేట, తదితర బీడీ సెంటర్లలో బీడీ కట్ట లకు బుర్రలు (బాక్స్ లు)పెట్టె కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు, కూలీ రోజు రూ" 600, నేలకు రూ" 18000 జీతం పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత నెల 22న తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లాంగర్ బీడీ కంపెనీ జనరల్ మేనేజర్ ఉమకాంత్, అసిస్టెంట్ మేనేజర్ రాజు బాయి పటేల్ కు డిమాండ్ నోటీసు ఇవ్వడం




జరిగిందన్నారు. బీడీ కట్టలకు బుర్రలు (బాక్స్ లు)పెట్టె కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాల కు ఒక్కసారి లాంగర్ బీడీ కంపనీ వేతనాలు పెంచాల్సి ఉందన్నారు. కిందటి ఒప్పందం, ఏప్రిల్ 30 కి ముగిసిందని తెలిపారు. ఆదివారం జరిగే చర్చల్లో పెట్డె కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం నాయకులు సయ్యద్, రాజేందర్ పాల్గొన్నారు.




# గ్యాస్ ఏజెన్సీ ముందు కార్మికుల ధర్నా.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 1:**

గ్యాస్ ఏజెన్సీ కార్మికులు 7వ రోజు సమ్మెలో భాగంగా నగరంలోని శేఖర్ గ్యాస్ ఏజెన్సీ ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు హనుమాన్లు మాట్లాడుతూ, ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న యాజమాన్యం అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. సమ్మెలో భాగంగా సివిల్ సప్లైస్ కార్పోరేషన్ కమిషనర్ చౌహాన్ కు మెయిల్ ద్వారా వినతి పత్రం పంపడం జరిగిందని అన్నారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. యాజమాన్యం బేషాలకు పోకుండా కార్మిక నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సానుకూల వాతావరణంలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుకింగ్ గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాండ్ల సాయన్న, రవికుమార్, బాలలింగం, శివకుమార్, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ ముస్తాబు.





**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూన్ 01 :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ఐ.డీ.ఓ.సీలో నిర్వహించనున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.
అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. కలెక్టర్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. కలెక్టరేట్ ను రంగు రంగుల విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరో (నరాల) వైద్యం.

**సూపర్ స్పెషాలిటి స్థాయిలో సేవలు.**

**రెండు నెలల క్రితం నుండే న్యూరో సర్జరీ సేవలు ప్రారంభం.**

**సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ వెల్లడి.**



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూన్ 1:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటి స్థాయిలో న్యూరో (నరాల)కి సంబంధించిన వైద్యంలో మరింత సేవలు అందజేస్తున్నామని సూపరిం టెండెంట్ డాక్టర్ ప్రతిమారాజు తెలిపారు. శనివారం నగరంలోని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రెండు నెలల క్రితం న్యూరో సర్జరీ సేవలు ప్రారంభించామని, ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇది వరకు తెలంగాణలో హైదరాబాద్, వరంగల్ లో మాత్రమే న్యూరో శస్త్ర చికిత్స లను నిర్వహించేవారని చెప్పారు. ఇప్పుడు మన నిజామాబాదులో కూడా ఈ సేవలను అందిస్తున్నామని తెలిపారు. గత రెండు నెలల నుండి దాదాపు 20మందికి ఈ న్యూరో శస్త్ర చికిత్సలను, డాక్టర్ వెంకట రమణారెడ్డి, డాక్టర్ మరియం శస్త్ర చికిత్స నిపుణుల ఆధ్వర్యంలో జరిపించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఇద్దరి చిన్నారులకు న్యూరో శస్త్ర చికిత్సను జరిపించామని, మన జిల్లాలో వారికే కాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి సరియైన ఆధారాలు లేకపోయినా కూడా వారికి శస్త్ర చికిత్సలను చేయించడం జరిగిందని తెలిపారు.
ఈ శస్త్ర చికిత్స చేయించుకున్న కొంత మంది పేషెంట్లు ఆసుపత్రికి వచ్చి ఇక్కడ సేవలు బాగున్నాయని తెలిపారని చెప్పారు. ఈ శస్త్ర చికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రిలో సుమారు రూ.3 నుండి రూ.7 లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్నదన్నారు. ప్రజలకు నిరంతరం వైద్యం అందించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో చికిత్స చేసుకున్న రోగులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు పాల్గొన్నారు.

# భయం లేదు..మళ్లీ బిజెపిదే అధికారం

### మోడీ ధ్యానంపై విపక్షాల విమర్శలు దారుణం

### బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**న్యూఢిల్లీ:** ఈ నెల 4 వ తేదీన వెలువడే లోక్ సభ ఎన్నికల ఫలితాలపై ఆందోళన అవసరం లేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. దేశ ప్రజలందరూ ప్రధాని నరేంద్ర మోడీ వైపే ఉన్నారని చెప్పారు. ఇక, దేశంలో బీజేపీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని జోస్యం చెప్పుకొచ్చారు. ఎన్డీయే 400 సీట్లకు పైగా గెలుస్తుందనే ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశానికి మోడీ అవసరముందని ప్రజలు గ్రహించారు.. అందుకే, మాకు ఈ సారి భారీ మేజార్టీ రాబోతుందన్నారు. చింద్వారా సీటుతో సహా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో అన్ని స్థానాలను గెలుస్తాం.. రాజస్థాన్ లోనూ మెరుగైన ఫలితాలు వస్తాయని జేపీ నడ్డా వెల్లడించారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధ్యానంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలపై కూడా జేపీ నడ్డా స్పందించారు.. వారికి ఆధ్యాత్మిక విషయాలు పూర్తిగా తెలియవు.. వారు కేవలం పొలిటికల్ టూరిస్టులు మాత్రమేనంటూ మండిపడ్డారు. కేవలం ఎన్నికల టైంలోనే మతపరమైన పర్యటనలు చేస్తారంటూ
నడ్డా ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ఎన్నికలను వర్గీకరించి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనే బీజేపీ అన్ని రికార్డులను బద్దలు కొడుతుందని విశ్వాసం మాకు ఉందన్నారు. తెలంగాణ. తమిళనాడులో ఓట్ల శాతం గణనీయంగా పెరిగింది.. ఇక్కడి ప్రజలు మోడీ నాయకత్వంలో కొత్త మార్పులను చూసేందుకు సిద్ధంగా ఉన్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చెప్పుకొచ్చారు.





# అందరికీ నచ్చిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన స్పందన వస్తోంది. కథా నేపథ్యం కొత్తగా ఉందని, ఎమోషనల్ సన్నివేశాలు కట్టిపడేశాయని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన కథానాయకుడు విశ్వక్ సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య తమ సంతోషాన్ని పంచుకున్నారు. తఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో సినిమాలను ఆదరించడంలో ఎప్పుడూ ముందుంటారు. సినిమా చూసి నిజాయితీగా రివ్యూ ఇవ్వడంలో తప్పులేదు. కానీ కొందరు సినిమా చూడకుండానే రివ్యూ రాస్తున్నారు. మరికొందరైతే కావాలని నెగటివ్ రివ్యూలు రాస్తున్నారు. అలాంటి రివ్యూలను పట్టించుకోకుండా.. ఎందరో ప్రేక్షకులు సినిమాలు చూడటానికి ముందుకొస్తున్నారని అన్నారు. 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఇలా విశ్వక్ సేన్ సినిమాల ఎంపిక వైవిధ్యంగా ఉందని ప్రశంసలు రావడం ఆనందంగా ఉందని, ఇక ముందు కూడా ఇలాగే ప్రేక్షకులకు కొత్తదనం ఉన్న సినిమాలను అందిస్తానన్నారు. సినిమాకి వస్తున్న స్పందనతో చాలా హ్యాపీగా ఉన్నామని త్వరలో సక్సెస్ మీట్ నిర్వహిస్తామన్నారు. దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నామని.

# టొబాకో యాడ్‌లో నటించేందుకు పుష్ప నిరాకరణ




పదికోట్లు ఇస్తామని చెప్పినా నో అన్న బన్నీ

'పుష్ప'తో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అల్లు అర్జున్ పొగాకు కంపెనీల ఉత్పత్తుల్లో నటించేందుకు నిరాకరించారు. ఓ యాడ్‌లో నటిస్తే పదికోట్లు ఇస్తామన్న ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. ఇలా పొగాకు ఉత్పత్తులకు సంబంధించి తన దగ్గరకు వచ్చిన ఓ ప్రకటనను మరో ఆలోచన లేకుండా తిరస్కరించారు. అభిమానులను తప్పుదోవ పట్టించి, వారి ఆరోగ్యానికి నష్టం కలిగేలా ఎప్పుడూ ప్రవర్తించనని స్పష్టం చేశారు. కేవలం నటన మాత్రమే కాదు, సామాజిక బాధ్యతల విషయంలో అల్లు అర్జున్ ముందుంటారు. ఇప్పటికే మొక్కలు నాటే కార్యక్రమానికి తనవంతు ప్రచారం చేస్తూ, అభిమానులను సైతం ప్రోత్సహిస్తున్నారు. డబ్బు, పేరు ప్రఖ్యాతులు కన్నా కూడా అభిమానుల ప్రేమకే ఎక్కువ విలువ ఇస్తానని పలు వేదికలపైనా చెప్పారు. వరల్డ్ టుబాకో డే సందర్భంగా ఈ విషయం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా చక్కర్లు కొడుతోంది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప: ది రైజ్'. ఈ మూవీ విడుదలైన తర్వాత దేశవ్యాప్తంగా పుష్పరాజ్‌కు విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఓ ప్రముఖ పొగాకు ఉత్పత్తుల సంస్థ బన్నీని కలిసింది. తమ ఉత్పత్తులకు ప్రచారకర్తగా ఉండాలని కోరింది. ఈ ఆఫర్‌ను ఆయన నిర్మొహమాటంగా తిరస్కరించారట. ఈ యాడ్ చేస్తే రూ.10 కోట్ల వరకూ ఇస్తామని ఆఫర్ చేసినా, చేయనని స్పష్టంగా చెప్పారట. నేరుగా తీసుకోకపోయినా 'పుష్ప: ది రూల్'లో పుష్పరాజ్ ధూమపానం చేసే ప్రతి సీన్‌లోనూ బ్యాగ్రౌండ్‌లో తమ బ్రాండ్ లోగో కనిపించేలా చూడాలని కోరిందట. అందుకు కూడా బన్ని నో చెప్పారట. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పుష్ప2: ది రూల్' ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ్, అనసూయ, ధనుంజయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రంలోని పాటలు యువతను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

# మిస్టర్ అండ్ మిసెస్ మహి

ప్రేక్షకులకు కనెక్ట్ కాలేక పోయిన క్రికెట్ నేపథ్యం స్పోర్ట్స్ డ్రామాలకి పెట్టింది పేరు బాలీవుడ్. హాకీ మొదలుకుని కుస్తీ వరకూ పలు రకాల క్రీడల్ని స్పృశిస్తూ సినిమాలు రూపొందుతుంటాయి. ఈ మధ్యే అజయ్ దేవగణ్ 'మైదాన్' వచ్చింది. ఇప్పుడు క్రికెట్ నేపథ్యంలో 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'. రాజ్ కుమార్ రావ్, జాన్వీ కపూర్ జంటగా నటించడం.. అగ్ర నిర్మాత కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ నుంచి వస్తుండడంతో ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి.మహేంద్ర (రాజ్ కుమార్ రావ్) ఓ ఫెయిల్యూర్ క్రికెటర్. మరో ఏడాది అవకాశమిస్తే తానేంటో నిరూపించుకుంటానని బతిమాలతాడు. అయినా తండ్రి వినిపించుకోకుండా తన స్పోర్ట్స్ షాప్ నిర్వహణ బాధ్యతల్ని అప్పగిస్తాడు. మహిమ అగర్వాల్ (జాన్వీ కపూర్)తో పెళ్లి చూపులు ఏర్పాటు చేస్తారు. తన ఫెయిల్యూర్ స్టోరీ చెప్పినప్పటికీ మహేంద్ర మనసు నచ్చి పెళ్లి చేసుకోవడానికి అంగీకారం తెలుపుతుంది మహిమ. వైద్యురాలైన ఆమెకీ క్రికెట్ అంటే పిచ్చి. అలా ఆ ఇద్దరి క్రికెట్ ప్రేమ వాళ్లని ఎక్కడిదాకా తీసుకెళ్లింది?విజయవంతమైన క్రికెటర్ కావాలనుకున్న మహేంద్ర కలలు ఎలా నెరవేరాయనేది మిగతా కథ. క్రీడా




నేపథ్యంలో సాగే కథలన్నీ ఇంచుమించు ఒకేలా ఉంటాయి. ఫెయిల్యూర్స్‌తో అప్పటివరకూ అండర్‌డాగ్‌లా కనిపించిన హీరో... చివరికొచ్చేసరికి విజేతగా నిలిచి తన కలని నెరవేర్చుకుంటాడు. ఆ మధ్యలో నడిచే డ్రామా ఎంత వైవిధ్యంగా, ఎంత ఆసక్తికరంగా ఉందన్నదే సినిమా ఫలితాన్ని నిర్దేశిస్తుందని. హీరోకి కోచ్ కావాలనే కోరిక కలగడం, హీరోయిన్ బ్యాట్ పట్టడంతోనే ఈ కథ ప్రయాణమేమిటో ప్రేక్షకుడికి అర్థమైపోతుంది. మధ్యలో డ్రామా కోసమని మైదానం నుంచి బయటికొచ్చి, భార్యాభర్తల మధ్య ఐడెంటిటీ గొడవని సృష్టించినా అదేమంత రక్తికట్టదు. మహిమ ఇంకా పూర్తిస్థాయి క్రికెటర్ కాకముందే, హీరో మహేంద్ర తన గుర్తింపు కోసం పాకులాట మొదలుపెట్టే సన్నివేశాలు కథకి అతకలేదు. చెప్పాల్సిన కథేమీ లేక ఇలా మరో దారిని ఎంచుకున్నట్టు అనిపిస్తుంది. హీరో, హీరోయిన్ల నేపథ్యం, పెళ్లి ప్రయాణం వరకూ సినిమా ఆకట్టుకుంటుంది. ఆ తర్వాత కథ సాదాసీదాగా మారిపోయింది. ప్రతీ సన్నివేశం ప్రేక్షకుడికి ఊహకు తగ్గట్టుగా సాగుతుంటుంది. ద్వితీయార్ధంలో అయితే హీరోకీ, ఆయన తల్లికీ మధ్య సాగే సన్నివేశాల్లో తప్ప ఎక్కడా మెరుపులు కనిపించవు. కథ, కథనాల కంటే జాన్వీకపూర్, రాజ్‌కుమార్ రావ్ జోడీ నటనే సినిమాని కొంతవరకు నిలబెట్టింది. సినిమాల్లో క్రికెట్ మ్యాచ్‌ని చూపిస్తున్నప్పుడు, ప్రేక్షకుడు నిజంగానే ఓ ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌ని చూస్తున్న అనుభూతి కలిగేలా సన్నివేశాల్ని మలుస్తుంటారు దర్శకులు. కానీ, ఇందులో ఆ తరహా జాగ్రత్తలూ తీసుకోలేదు.



# ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా మనమే

**ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందన్న కృతిశెట్టి**

శర్వానంద్, కృతి శెట్టి జంటగా వస్తున్న సినిమా 'మనమే' జూన్ 7న విడుదలవుతోంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు, నిర్మాత టిజి విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలో కథానాయకురాలు కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటి వరకూ నేను చేసిన క్యారెక్టర్స్ కి డిఫరెంట్ గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటివరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్ గా వుంటుంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ శ్రీరామ్ గారిని ఇంత స్ట్రిక్ట్ గా వుంటుందా?! అని చాలా సార్లు అడిగాను. ఆయన అంత స్ట్రిక్ట్ గా కావాలని చెప్పారు. ఆయన విజన్‌ని ఫాలో అయ్యాను. పర్శనల్ గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్ గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. శర్వానంద్ గారు వన్ అఫ్ ది బెస్ట్ పెర్ఫార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్ పీరియన్స్ కనిపించింది. ఇందులో నాకు ఓ ఫేవరట్ సీన్ వుంది. ఆ సీన్ కోసం చాలా వెయిట్ చేశాను. ఎలా చేయాలో అని చాలా అలోచించాను. కానీ శర్వానంద్ గారు చాలా కాజ్యువల్ గా వచ్చి ఆ సీన్ ని ఒక్క నిమిషంలో అద్భుతంగా ఫినిష్ చేశారు. నేను స్టన్ అయిపోయాను. శర్వానంద్ గారు పెర్ఫార్మెన్స్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంటుంది. అందులో ఒక బేబీ కూడా వుంది. బేబీ తో షూట్ చేయడం అంత ఈజీ కాదు. అయితే శర్వానంద్ గారు చాలా బ్యూటీఫుల్ గా హ్యాండిల్ చేశారు.

'మనమే' స్ట్రాంగ్ ఎమోషన్ కనెక్ట్ వున్న ఎంటర్ టైనింగ్ ఫిల్మ్. ఇందులో వండర్ ఫుల్ కిడ్, పేరెంట్ ఎమోషన్ వుంది. అది గ్లోబల్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది.

ఈ సినిమా మా ముగ్గురి క్యారెక్టర్స్ చుట్టూ వుంటుంది. అందుకే మనమే అనే పేరు పెట్టాం. ఇది పెర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రతి సీన్ లో ఎంటర్ టైన్మెంట్ వుంటుంది.సక్సెస్ ఫెయిల్యూర్ మన చేతిలో వుండదు. మన చేతిలో లేని విషయాలు గురించి ఎక్కువగా ఆందోళన చెందకూడదని ఈ ప్రయాణంలో నేర్చుకున్నాను.

నాకు ప్రిన్సెస్ క్యారెక్టర్స్ చేయడం ఇష్టం. 'బాహుబలి' లో అనుష్క గారి లాంటి క్యారెక్టర్స్. అలాగే యాక్షన్ , మార్షల్ ఆర్ట్స్ బ్యాక్ డ్రాప్ వున్న రోల్స్ చేయాలని వుంది.మూడు తమిళ్ ఫిలిమ్స్ చేస్తున్నాను. అలాగే టోవినో థామస్ తో ఒక మలయాళం ఫిల్మ్ చేస్తున్నాను అని వివరించారు.

# ఏడాది చివర్లో హరి హర వీర మల్లు

**అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ పూర్తి చేయాల్సిన సినిమాలు మూడు ఉన్నాయి. సెట్స్‌పై వివిధ దశల్లో ఉన్న ఆ సినిమాల చిత్రీకరణ పవన్‌కల్యాణ్ రాజకీయ వ్యవహారాలతో కొన్ని రోజులుగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే.**

అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ పూర్తి చేయాల్సిన సినిమాలు మూడు ఉన్నాయి. సెట్స్‌పై వివిధ దశల్లో ఉన్న ఆ సినిమాల చిత్రీకరణ పవన్‌కల్యాణ్ రాజకీయ వ్యవహారాలతో కొన్ని రోజులుగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ నెల 4న ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి. ఆ తర్వాత మరికొన్నాళ్లు రాజకీయ వ్యవహారాలతో బిజీగా గడపనున్న పవన్‌కల్యాణ్ ఆ తర్వాత సినిమాల చిత్రీకరణలపై దృష్టిపెట్టనున్నారు. మొదట 'హరి హర వీర మల్లు' చిత్రాన్ని పూర్తి చేయడం కోసమే ఆయన రంగంలోకి దిగనున్నారు. చిత్ర నిర్మాత ఎ.ఎం.రత్నం త్వరలోనే చిత్రీకరణని పునః ప్రారంభిస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. దర్శకుడు, ఛాయాగ్రాహకుడు కూడా మారారు. ఇక నుంచి యువ దర్శకుడు జ్యోతికృష్ణ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. మనోజ్ పరమహంస ఇప్పట్నుంచి కెమెరా బాధ్యతలు నిర్వర్తిస్తారు. క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. సింహ భాగం చిత్రీకరణని పూర్తి చేసిన ఆయన, పర్యవేక్షణలోనే నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతాయని నిర్మాత తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి సినిమాని విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ సినిమా మొదటి భాగం 'హరి హర వీర మల్లు – స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'గా ప్రేక్షకుల ముందుకు రానుంది. నిధి అగర్వాల్, బాబీ దేవోల్, ఎం.నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు నటిస్తున్నారు. ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూరుస్తున్నారు.



పవన్